క్లుప్తంగా

రేపు మెగా రక్తదాన శిబిరం

సైదాబాద్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 15 (మంగళవారం)న మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్‌కిషోర్ యాదవ్ తెలిపారు. సైదాబాద్‌లోని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసే ఈ శిబిరానికి యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని ఆయన కోరారు. అనంతరం అక్కడే ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు విశ్వకర్మ క్రికెట్ లీగ్ ఫైనల్స్

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుందని సంఘం ప్రధాన కార్యదర్శి తుడిమళ్ల లవకుమార్ తెలిపారు. అల్మాస్‌గూడ ఏవైఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈనెల 9 నుంచి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయని, ఎనిమిది జట్లు పాల్గొనగా చార్మినార్, దిల్‌సుఖ్‌నగర్ టీంలు ఫైనల్‌కు చేరుకున్నాయన్నారు. ఇరుజట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతుందన్నారు.

గ్రీన్ పార్క్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

లింగోజీగూడ: డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని కాలనీలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఎన్నుకున్నారు. కొద్ది రోజుల క్రితం కూడా కమిటీని కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఈ కమిటీ మాకు ఆమోదం లేదంటూ మరో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా మల్లేష్, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, జగ్జీవన్‌రెడ్డి, నర్సిరెడ్డి, జైరాజ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బాబూరావు, వసంతరెడ్డి, యశ్వంత్‌కుమార్, ప్రశాంత్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జైరాజ్‌గౌడ్, కృష్ణగౌడ్‌ను ఎన్నుకున్నారు.

కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి కృషి

దిల్‌సుఖ్‌నగర్: డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ ఎ.రాధా ధీరజ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ పర్యటించారు. కాలనీల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బస్తీలు, కాలనీల్లోని ప్రజలకు మౌలిక సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.కాలనీవాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఇన్‌స్పెక్టర్లు

మన్సూరాబాద్: శ్వేత స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో హయత్‌నగర్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హయత్‌నగర్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, జలంధర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కాగా, శిబిరానికి వచ్చిన స్థానికులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను కూడా ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శంకర్, డాక్టర్ శ్వేత, కాలనీవాసులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలిని చేరదీసిన పోలీసులు



హస్తినాపురం: వనస్థలిపురం శ్రీనివాసపురం కాలనీలో తిరుగుతున్న గుర్తు తెలియని 73 ఏళ్ల వృద్ధురాలిని పోలీసులు చేరదీశారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ దేప జలేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మతిస్థిమితం సరిగాలేని ఓ వృద్ధురాలు కాలనీలో తిరుగుతుండగా గమనించిన పెట్రోలింగ్ పోలీసులు ఆమెను చేరదీశారు. వివరాలు అడగ్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం ప్రాంతానికి చెందినట్టు తెలిసింది. వృద్ధురాలి సంబంధీకులు ఉంటే వెంటనే పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ అన్నారు.

అక్రమ పార్కింగ్‌లతో అవస్థలు

- కాలనీ అంతర్గత రోడ్లపై వాహనాల పార్కింగ్
- రాకపోకలకు కాలనీవాసులకు అవస్థలు



సైదాబాద్ హౌసింగ్‌బోర్డ్ కాలనీలో ఇరువైపులా నిలిపిన కార్లు

సైదాబాద్: కాలనీల్లో వాహనాల అక్రమ పార్కింగ్‌లతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రహదారులకు ఇరువైపులా కొందరు ఇష్టానుసారంగా వాహనాలను నిలపడంతో తాము రాకపోకలకు అవస్థలు పడాల్సి వస్తోందని ఆయా కాలనీవాసులు వాపోతున్నారు. సైదాబాద్ డివిజన్ హౌసింగ్‌బోర్డు కాలనీలోని పరిస్థితే ఇందుకు నిదర్శనం. కాలనీలోని మహాత్మా గాంధీ పార్కు సమీపంలో రహదారులపై పలువురు రోజుల తరబడి వాహనాలను నిలిపి ఉంచుతున్నారు. ఇలా అక్రమంగా వాహనాలను నిలపడంతో అటుగా వెళ్లే వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలో వాహనాలను పార్కింగ్ చేయొద్దని చెప్తే తమతో వాహనదారులు గొడవకు దిగుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. అక్రమ పార్కింగ్ విషయమై పలుమార్లు సైదాబాద్ పోలీసులకు, ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోతున్నదని వారు అంటున్నారు. కాలనీల్లోని అంతర్గత రహదారులపై వాహనాలను పార్కింగ్ చేసే వారికి పోలీసులు భారీగా జరిమానాల విధించడం లేదా వాహనాలను స్వాధీనం చేసుకోవడం వంటివి చేసి అక్రమ పార్కింగ్‌లకు చెక్ చెప్పాలని స్థానికులు కోరుతున్నారు.

దివ్యాంగుల అభివృద్ధిని అందరూ ఆకాంక్షించాలి



దివ్యాంగులకు బస్‌పాసులు అందజేస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

చైతన్యపురి: ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ మల్‌రెడ్డి రాంరెడ్డి దివ్యాంగులకు ఆదివారం బస్‌పాసులు అందజేశారు. తన సొంత నిధులతో 600 మందికి సిటీ, 600 మందికి డిస్ట్రిక్ట్ బస్ పాసులు పంపిణీ చేశానని మల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల పట్ల ఎవరూ చిన్నచూపు చూడొద్దని, వారి అభివృద్ధిని అందరూ ఆకాంక్షించాలన్నారు. దివ్యాంగులైన పిల్లల్లో ఉత్సాహం నింపేందుకు ఆటల పోటీలు నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యం పెరిగేలా చేయాలన్నారు. ప్రభుత్వం చొరవచూపి వికలాంగులకు బ్రెయిలీ పలకలు, లాప్‌ట్యాప్‌లు, స్మార్ట్ ఫోన్లు అందజేసి మారుతున్న కాలానికి అనుగుణంగా చదువుకునేలా చేయాలన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీకన్నా ఎవరూ గొప్పగా ఆలోచించలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్ డిపో మేనేజర్ రఘు, హైదరాబాద్–2 డిపో మేనేజర్ కృష్ణమూర్తి, దివ్యాంగుల నాయకురాలు దివ్య, స్థానిక నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్‌యాదవ్, శ్రీపాల్‌రెడ్డి, వేణుయాదవ్, నర్సింహయాదవ్, మంజులరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మక్సూద్ అలీ, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

సిరి ధాన్యాలతో ఆరోగ్యం సురక్షితం



వాకర్స్‌కు సిరి ధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్

మన్సూరాబాద్: సిరి ధాన్యాల ఆహారంతో ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి స్పష్టం చేశారు. డివిజన్ పరిధి హరిణ వనస్థలి జాతీయ పార్కులో నయా మిల్లెట్స్ సహకారంతో వాకర్స్‌కు ఉచితంగా రాగులు, కొర్రలు, అరికెలు, జొన్నలతో తయారు చేసిన వివిధ రకాల అల్పాహారాలను ఆదివారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా రోజువారీ ఆహారంలో మార్పులు చేసుకోవాలన్నారు. సిరి ధాన్యాలు ఎక్కువగా తీసుకుని మన పూర్వీకులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారని గుర్తు చేశారు. నయా మిల్లెట్స్ ప్రతినిధులు అమర్, రఘు, శ్రీకాంత్, వాకర్స్ విజయేందర్‌రెడ్డి, పరిసర కాలనీవాసులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతు చేపట్టాలి

హస్తినాపురం: వనస్థలిపురం కమలానగర్ కాలనీలో కొన్నిరోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రోడ్లపై చీకటి అలుముకుంటోంది. ఫలితంగా రాత్రి వేళలో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు కాలనీవాసులు, ముఖ్యంగా మహిళలు జంకుతున్నారు. కాలనీలోని రోడ్డు నంబర్ 5,7 ల్లో 20 రోజులుగా వీధి దీపాలు పనిచేయడం లేదని, ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలోని స్ట్రీట్ లైట్లకు మరమ్మతు చేయించాలని కమలానగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

శ్రీవైష్ణవ సేవా సంఘం సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న కేవీ రమణాచారి

మన్సూరాబాద్: శ్రీ వైష్ణవ సేవా సంఘం తెలంగాణ, ఎస్వీఎస్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో ఎల్‌బీనగర్ చంద్రపురి కాలనీలోని శ్రీవైష్ణవ సేవా సదనంలో శ్రీవైష్ణవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రోత్సహకాలను ఆదివారం అందజేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారి, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన శ్రీవైష్ణవ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న శ్రీవైష్ణవ సేవా సంఘం సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ ట్రస్ట్ చైర్మన్ యాదగిరిచార్యులు, కార్యదర్శి లక్ష్మీనాథాచార్యులు, యోదు మోహన్, సేనాపతి మోహన్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సింగరేణి'లో శ్రావణ బోనాలు



పూజల్లో పాల్గొన్న సామ సుందర్‌రెడ్డి

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలోని ఈదమ్మ ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం శ్రావణ బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి వచ్చి పూజలు చేశారు. మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యాకుత్‌పురా నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ సామ సుందర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించారు. బీఆర్‌ఎస్ నాయకులు కార్తీక్, శివకుమార్ పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్



విద్యార్థులతో సినీ నటుడు ప్రదీప్ తదితరులు

దిల్‌సుఖ్‌నగర్: చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని ప్రముఖ సినీ నటుడు ప్రదీప్ అన్నారు. తపస్య కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ సీఏ, సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో ఉడ్డాస్ టాపర్స్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రణాళికతో ముందుకెళ్తే అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల డీజీఎం వెంకట్ రెడ్డి, వర్టికల్ హెడ్స్ సతీష్, శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయాలి



జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న రంగారెడ్డి, పవన్‌కుమార్, యశ్పాల్‌గౌడ్

నాగోలు: ప్రధాని మోదీ పిలుపు మేరకు పంద్రాగస్టు సందర్భంగా అందరూ జాతీయ పతాకాలను తమ ఇళ్లపై ఎగుర వేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర నాయకుడు యశ్పాల్ గౌడ్ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ మూడు రంగుల జాతీయ పతాకాన్ని ఇళ్లపై ఎగురవేయాలని కోరారు. డివిజన్ నాయకులు రాజేందర్, సాయినాథ్ గౌడ్, కిరణ్ కుమార్, యశ్వంత్, విష్ణు, దినేష్ ,మనోజ్, విశాల్, గణేష్, వెంకటేష్, వినోద్, యాదయ్య, అరవింద్ పాల్గొన్నారు.

సైనికుల సేవలు చిరస్మరణీయం



కల్నల్ శేషగిరిరావును సన్మానిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

మలక్‌పేట: సైనికులు దేశానికి అందిస్తున్న సేవలు మరువలేనివని బీజేపీ మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మేరీ మిట్టి–మేరా దేశ్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో ఆదివారం నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ యూఆర్‌ఐ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి సుదీర్ఘ కాలం సేవలందించిన కల్నల్(డీఆర్) ఎన్.శేషగిరిరావును ఘనంగా సత్కరించారు. కార్గిల్ యుద్ధంతో పాటు ఆపరేషన్ విజయ్‌లో కూడా తాను పాల్గొన్నానని శేషగిరిరావు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రకాశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేంందర్‌రెడ్డి, సుభాష్‌చందర్, విజయ్‌కుమార్, కొంగర ప్రవీణ్, రాముయాదవ్, కొప్పుల దినేష్, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తా



కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గాయత్రినగర్ పేజ్–2 వాసులు

ఎల్‌బీనగర్: కాలనీల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఫేజ్–2 నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం స్థానిక కార్పొరేటర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రమేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి సభ్యులు నరేందర్, వెంకటేష్, సాయి రెడ్డి, మూర్తి, గణేష్, శ్రీదేవి పాల్గొన్నారు.

ఆటల పోటీలతో మానసికోల్లాసం

సైదాబాద్: గెలుపోటములతో సంబంధం లేకుండా ఆటల పోటీల్లో పాల్గొనడం ద్వారా మానసికోల్లాసం పెరుగుతోందని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని సరస్వతీనగర్‌లో నిర్వహించిన ఆటల పోటీలను కార్పొరేటర్ జెండా ఊపి ప్రారంభించారు. వాకింగ్, రన్నింగ్, చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్ పోటీల్లో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు గున్న మహేందర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.



జెండా ఊపి ఆటల పోటీలు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి



రన్‌లో పాల్గొన్న లోటస్ ల్యాప్ విద్యార్థులు

ఉత్సాహంగా 3కే రన్



3కే రన్‌ను ప్రారంభిస్తున్న నర్సింహారెడ్డి, మౌలానా బాబా

వనస్థలిపురం: 77వ స్వాతంత్య్ర దినోత్సవం, జాతీయ విద్యా విధానం 3వ వార్షికోత్సవం సందర్భంగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ వనస్థలిపురం, కమలానగర్, హయత్‌నగర్, తుర్కయాంజాల్ బ్రాంచ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం 3కే రన్ నిర్వహించారు. వనస్థలిపురంలోని లోటస్ ల్యాప్ స్కూల్ వద్ద కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, క్లెం నవజీవన్‌రెడ్డి, ఆధ్యాత్మిక వేత్త మౌలానా బాబా.. జెండా ఊపి పరుగును ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు సుమారు 2 వేల మంది ఉత్సాహంగా 3కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారత్ మాతాకీ జై, వందేమాతరం, జై జవాన్, జై కిసాన్ అంటూ నినదించారు. విద్యాసంస్థ చైర్మన్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి , పాఠశాల డైరెక్టర్ మంజులారెడ్డి, జోనల్ ప్రిన్సిపాల్ ఉషాకిరణ్, జోనల్ వైస్ ప్రిన్సిపాల్ ఫాతీమా, ప్రిన్సిపాళ్లు మహాలక్ష్మి, లక్ష్మీప్రియ, చైతన్య పాల్గొన్నారు.

ప్రొస్టేట్, కిడ్నీ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యుడు

వనస్థలిపురం: ఇటీవలి కాలంలో ప్రొస్టేట్ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వీటి విషయంలో ముందునుంచి అప్రమత్తంగా ఉంటూ తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు సూచించారు. ఆదివారం చింతలకుంటలోని వాసవి శ్రీనిలయం గేటెడ్ కమ్యూనిటీలో కిడ్నీలు, ప్రొస్టేట్ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరాలజిస్ట్ డాక్టర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, మూత్రం సరిగా రాకపోవడం, పూర్తిగా ఆగిపోవడం, మూత్రంలో రక్తం కనిపించడం లాంటి సమస్యలు ఉంటే దాన్ని ప్రొస్టేట్ సమస్యగా గుర్తించాలన్నారు. తల్లిదండ్రుల్లో ఎవరికైనా ప్రొస్టేట్ కేన్సర్ ఉంటే పిల్లలకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నెఫ్రాలజిస్ట్ శ్రీకాంత్ మాట్లాడుతూ, అధిక రక్తపోటు, మధుమేహం వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. బీపీ, షుగర్ ఉన్న వారు ప్రతియేటా సీరం క్రియాటినైన్, యూరిన్ ప్రొటీన్ పరీక్ష చేయించుకోవాలని, తద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్సపొందవచ్చన్నారు.

ఘనంగా తీజ్



పాల్గొన్న మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఆదివారం తీజ్ పండుగను మేరమ్మ యాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొన్నారు. బంజారా సోదర సోదరీమణులకు తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, శ్రీనివాస్, బంజరా నాయకులు, మహిళలు పాల్గొన్నారు. – బడంగ్‌పేట్

దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా ఎల్‌బీనగర్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మన్సూరాబాద్: ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: ఎల్బీనగర్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ సమస్యలను దశల వారీగా పరిష్కరించానని, ఎల్‌బీనగర్‌ను దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు, ఎమ్మెల్యేతో పాటు మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతికాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, మంచినీటి వసతి, డ్రైనేజీ, రోడ్లు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. హెచ్‌ఎండీఏ నుంచి రూ.150 కోట్ల నిధులు నియోజకవర్గానికి మంజూరు చేయించామన్నారు.63 కిలో మీటర్ల మేర కొత్త తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేశామన్నారు. గత 9 ఏళ్లలో నూతనంగా 63 కాలనీలు ఏర్పడ్డాయని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలతో చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్ర యాదగిరి, నర్రి వెంకన్న, పారంద నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా మండలి కార్యాలయం ప్రారంభం..

విజయశ్రీకాలనీ కమ్యూనిటీహాల్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయశ్రీకాలనీ మహిళా మండలి కార్యాలయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సు. ధీర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. మహిళా మండలి అధ్యక్షురాలు భీమిడి శ్వేతారెడ్డి, ఉపాధ్యక్షురాలు అనిత, భాగ్య, ప్రధాన కార్యదర్శి శిల్పాదేవి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రధాన సమస్యలను పరిష్కరిస్తున్నా...

వనస్థలిపురం: డివిజన్‌లోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశం క్రాంతి హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలో తాను ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా తెలియజేశారు. వనస్థలిపురం హుడా ఆడిటోరియం, క్రీడా ప్రాంగణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, లగ్గోని శ్రీధర్‌గౌడ్, ఖైసర్, మధుగౌడ్, జైపాల్‌రెడ్డి, ఆనంద్‌రాజ్ పాల్గొన్నారు.